# 11. ఎలక్ట్రానిక్స్

1. 0K వద్ద వాహక పట్టి పూర్తిగా ------------------- గా వుంటుంది.
2. 0K వద్ద సంయోజక పట్టి పూర్తిగా ------------------- వుంటుంది.
3. రబ్బరు ఒక విద్యుత్ -------------
4. అత్యధిక శక్తి అంతరము వున్నది -------------------
5. అర్ధవాహకపు ఉష్ణోగ్రత పెంచితే దాని శక్తి అంతరము -----------------
6. పరమాణువులను అధిక సంఖ్యలో ఒక దగ్గరికి తెచ్చినపుడు -------------------- ఏర్పడుతుంది.
7. విద్యుత్ బంధకపు శక్తి అంతరము ----------- కన్న ఎక్కువ.
8. వాహక పట్టికి, సంయోజక పట్టికి మధ్యగల ఖాళీని --------------- లేదా --------- అంటారు.
9. విద్యుత్ బంధకాలలో స్వేచ్ఛా ఎలక్ట్రానుల సాంద్రత ------------------
10. విద్యుత్ వాహకాలలో స్వేచ్ఛా ఎలక్ట్రానుల సాంద్రత ------------------
11. అర్ధ వాహకాలలో స్వేచ్ఛా ఎలక్ట్రానుల సాంద్రత -------------------
12. అర్ధ వాహకాలలో నిషిద్ధ పట్టి అంతరం ----------
13. గది ఉష్ణోగ్రత వద్ద స్వచ్ఛమైన సిలికాన్ శక్తి అంతరం--------------------
14. గది ఉష్ణోగ్రత వద్ద స్వచ్ఛమైన జర్మేనియం శక్తి అంతరం --------
15. ఉష్ణోగ్రత పెరిగితే అర్ధవాహకపు వాహకత్వం -----------------------
16. 0K వద్ద అర్ధవాహకం ఒక --------------------
17. సంయోజక పట్టీలో ఎలక్ట్రానుల లేమిని --------------- లేదా ------- అంటారు.
18. స్వచ్ఛమైన లేదా మలినాలు లేని అర్ధవాహకాలను ---------------- అంటారు.
19. -------------అర్ధవాహకాల లో ఎలక్ట్రానుల సంఖ్య హోలుల సంఖ్యకు సమానం.
20. ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన మలిన పదార్ధాలను చాలా తక్కువ మోతాదులో స్వభావజ అర్ధవాహకాలకు కలిపి తయారు చేసినవే
21. చాలా తక్కువ మోతాదులో మలిన పదార్ధాలను స్వచ్ఛమైన పదార్ధంలోకి ప్రవేశ పెట్టడాన్ని ------------ అంటారు.
22. త్రి సంయోజనీయ మాలిన్యాలను ---------------- అంటారు.
23. స్వభావజ అర్ధవాహకానికి గ్రహీత మాలిన్యాలను చేర్చడం వల్ల ------------ అర్ధవాహకం ఏర్పడుతుంది.
24. p రకం అర్ధ వాహకంలో అధిక సంఖ్యా వాహక కణాలు ---------------
25. p రకం అర్ధవాహకంలో అల్ప సంఖ్యా వాహక కణాలు -----------------
26. త్రి సంయోజనీయ మాలిన్యాలకుదాహరణ ---------------------------
27. పంచ సంయోజనీయ మాలిన్యాలను --------- మాలిన్యాలు అంటారు.
28. స్వభావజ అర్ధవాహకానికి దాత మాలిన్యాలను చేర్చడం వల్ల ------- అర్ధవాహకం ఏర్పడుతుంది.
29. n రకం అర్ధవాహకంలో అధిక సంఖ్యా వాహక కణాలు --------------------------
30. n రకం అర్ధ వాహకంలో అల్ప సంఖ్యా వాహక కణాలు ---------------------------
31. p రకం, n రకం అర్ధ వాహకాలు విద్యుత్ పరంగా ------------------------
32. అర్ధ వాహకంలో ఆవేశ వాహక కణాలు --------------
33. స్వేచ్ఛా ఎలక్ట్రానుల సాంద్రత --------------------- లో ఎక్కువ.
34. సిలికాన్ కు ------------ మాదీకరణం చేస్తే p రకం అర్ధ వాహకం ఏర్పడుతుంది.
35. p రకం అర్ధవాహకంలో అధిక సంఖ్యలో --------------- వుంటాయి.
36. ఒక p రకం అర్ధవాహకాన్ని, n రకం అర్ధవాహకాన్ని తగిన విధంగా జత చేసినపుడు ఆ రెండు స్పర్శించుకునే స్థానాన్ని --- లేదా-- అంటారు.
37. p - n జంక్షన్‌కు దగ్గరగా చలించే ఆవేశ వాహక కణాల లేమి వలన ఏర్పడిన ప్రాంతాన్ని ---- లేదా ------ అంటారు.
38. జంక్షన్ వెంబడి వుండే పొటెన్షియల్ భేధాన్ని ---------------- అంటారు.

39. టెర్మినల్‌లు కలిగిన p రకం మరియు n రకం అర్ధవాహకాలతో ఏర్పడిన p - n జంక్షన్‌ను ----------------- అంటారు.
40. జంక్షన్ డయోడ్ గుర్తు ---------------------
41. డయోడ్ లో p భాగాన్ని బ్యాటరీ ధనావేశానికి కలిపినపుడు డయోడు ---------- స్థితిలో వున్నది అంటారు.
42. డయోడ్ లో n భాగాన్ని బ్యాటరీ ధనావేశానికి కలిపినపుడు డయోడు --------- స్థితిలో వున్నది అంటారు.
43. డయోడు వాలు బయాస్‌లో ---------------- నిరోధాన్ని కలిగిస్తుంది.
44. డయోడు ఎదురు బయాస్‌లో -------------- నిరోధాన్ని కలిగి యుంటుంది.
45. ------- స్థితిలో డయోడులో వాహనం ఉంటుంది.
46. డయోడును ------------ గా వుపయోగిస్తారు.
47. ------ డయోడులను డిజిటల్ గడియారాలలో, కాలిక్యులేటరులలో ఉపయోగిస్తారు.
48. ట్రాన్సిస్టరులోని మూడు టెర్మినల్‌లు -----------------------
49. రెండు p - n జంక్షన్‌లున్న పరికరాన్ని -------------------------- అంటారు.
50. ట్రాన్సిస్టరులోని బాణం గుర్తు ------------- ని సూచిస్తుంది.
51. A.C కరెంటును D.C కరెంటుగా మార్చేది -------------------------
52. ట్రాన్సిస్టరు -------------------- గా పనిచేస్తుంది.
53. వోల్టేజి, విద్యుత్ ప్రవాహం వంటి విద్యుత్ సంకేతాలను ట్రాన్సిస్టరు వృద్ధీకరణం చేసే ప్రక్రియను -------- అంటారు.
54. రేడియో ప్రసారాలలో వాహక పౌన:పున్యం విలువ ---------------- నుండి -----------------.
55. టెలివిజన్ ప్రసారాలలో వాహక పౌన:పున్యం విలువ -----------------నుండి --------------- వరకు వుంటుంది.
56. సమాచార తరంగాలను వాహక తరంగాలతో కలపడాన్ని -------------------------- అంటారు.
57. మాడ్యులేషన్ చేసిన సమాచారాన్ని వాహక తరంగాలనుండి వేరుచేయడాన్ని ------------- అంటారు.
58. తెరపై నిలువు, అడ్డు గీతలతో ఏర్పడే చిన్న చిన్న గళ్ళలోకి ప్రతిబింబాన్ని పంపబడే ప్రక్రియను -------- అంటారు.
59. కేథోడు కిరణాలు, కాంతిఘటాలు వున్న కెమేరాలను ------------------------ అంటారు.
60. సాధారణ టి.వి. ని ------------------- అంటారు.
61. r.f. అంటే --------------
62. ఇంటిలో మాడ్యులేషన్ చేయబడిన r.f. తరంగాలను గ్రహించేది -----------------------
63. --------------- మాడ్యులేషన్ చేయబడిన తరంగాలను ఎంపిక చేస్తుంది.
64. ---------- ప్రతిబింబాల్ని r.f తరంగాలనుండి వేరు చేస్తుంది.
65. A.M. అంటే --------
66. F.M. అంటే ---------
67. డయోడులు, ట్రాన్సిస్టరుల కలయికను ------------ అంటారు.
68. కొన్ని I.C లు కలిసి --------------- గా ఏర్పడుతుంది.
69. నివేశ సాధనాలు --------------
70. C.U. అనగా -------
71. A.L.U అనగా ---------------
72. నిర్గమ సాధనం --------
73. C.P.U అనగా ---------
74. C.P.U లేదా మైక్రో ప్రాసెసర్ లోని భాగాలు ---------------
75. 1 లేదా 0 బైనరి డిజిట్‌ను ----- అంటారు.
76. 8 బిట్ల సముదాయాన్ని ------------------ అంటారు.
77. ఒకటి లేదా అంతకన్న ఎక్కువ బైట్లు కలిసి ఒక ----------- అవుతుంది.
78. B.C.D కోడ్‌లో ----------------- బిట్లు వుంటాయి.

79. B.C.D కోడ్‌లో మొదటి 4 బిట్లను ------- అంటారు.

80. B.C.D.కోడ్‌లో చివరి 4 బిట్లను ------- అంటారు.

81. ఆదేశాల సముదాయాన్ని ----------- అంటారు.

82. కంప్యూటర్ ఉపయోగించే అంతర భాష -------------------

83. యంత్ర భాష ------------ పై ఆధారపడి యుంటుంది.

84. అసెంబ్లర్ ఒక --------------------- భాష

85. కొన్ని పదాలు, సంకేతాలను, కొన్ని సింటాక్స్, నియమ నిబంధనలతో ఉపయోగించే భాష ------------ భాష.

86. కంప్యూటర్ ప్రోగ్రామ్‌లను -------------------------- భాషలోనే వ్రాస్తారు.

87. ఉన్నతస్థాయి భాషను యంత్ర భాషలోకి మార్చేది ---------------------------

88. మనం వ్రాసే ప్రోగ్రాములన్నింటిని కలిపి ------------------------ అంటారు.

89. ----------------------- భాష కంప్యూటర్ హార్డ్‌వేర్ పై ఆధారపడదు.

90. ఉన్నతస్థాయి భాషకుదాహరణ -------------------------

91. మొదటి తరం కంప్యూటర్ మొదలైన సంవత్సరం ---------------

92. ఒక నిబిల్ అనగా ------------------

93. సిలికాన్ పరమాణువు ------ సమయోజనీయ బంధాలను ఏర్పరుస్తుంది.

94. అర్థ వాహకంలో హోలు విద్యుత్ ప్రవాహ దిశ, ఎలక్ట్రాను విద్యుత్ ప్రవాహ దిశ ---------- వుంటాయి.

## జతపరుచుము

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ధనావేశ కణం | (   ) | A) | స్వభావజ అర్ధవాహకం |
| 2. | స్వచ్ఛమైన సిలికాన్ | (   ) | B) | ట్రాన్సిస్టరు |
| 3. | డోలకం | (   ) | C) | అస్వభావజ అర్ధవాహకం |
| 4. | ఏకధిక్కారి | (   ) | D) | హోలు |
| 5. | n -రకం అర్ధవాహకం | (   ) | E) | డయోడు |

| | | | | |
|---|---|---|---|---|
| 6. | బోరాన్ | (   ) | A) | అల్ప నిరోధం |
| 7. | పాస్ఫరస్ | (   ) | B) | ట్రాన్సిస్టరు |
| 8. | ఆంప్లిఫయర్ | (   ) | C) | త్రిసంయోజనీయ మాలిన్యం |
| 9. | వాలు బయాస్ | (   ) | D) | అధిక నిరోధం |
| 10. | ఎదురు బయాస్ | (   ) | E) | పంచ సంయోజనీయ మాలిన్యం |
| | | | F) | డయోడు |

| | | | | |
|---|---|---|---|---|
| 11. | మౌస్ | (   ) | A) | ఉన్నతస్థాయి భాష |
| 12. | బేసిక్ | (   ) | B) | నిర్గమ సాధనం |
| 13. | అసెంబ్లర్ | (   ) | C) | బయటకు కనిపించే అనేక కంప్యూటర్ భాగాలు |
| 14. | ప్రింటర్ | (   ) | D) | యంత్రభాష |
| 15. | హార్డ్‌వేర్ | (   ) | E) | నివేశ సాధనం |

| | | | | |
|---|---|---|---|---|
| 16. | ప్రోగ్రాం | (   ) | A) | డయోడులు, ట్రాన్సిస్టరుల కలయిక |
| 17. | సమీకృత వలయం | (   ) | B) | ప్రోగ్రాముల సముదాయం |
| 18. | బిట్ | (   ) | C) | 8 బిట్ల సముదాయం |
| 19. | బైట్ | (   ) | D) | 0 లేదా 1 |
| 20. | సాఫ్ట్‌వేర్ | (   ) | E) | ఆదేశాల సముదాయం |

## జవాబులు

1) ఖాళీ 2) నిండి 3) బంధకము 4) విద్యుత్ బంధకము 5) తుగ్గుతుంది 6) స్ఫటికం 7) 3 e.v
8) శక్తి అంతరం, నిషిద్ధ పట్టి 9) $10^7$/మీ$^2$ 10) $10^{28}$/మీ$^2$ 11) $10^{17}$/మీ$^2$ 12) 1 e.v 13) 1.1 e.v 14) 0.72 e.v
15) పెరుగుతుంది 16) విద్యుత్ బంధకం 17) రంధ్రము, హోలు 18) స్వభావజ అర్ధ వాహకాలు 19) స్వభావజ
20) అస్వభావజ అర్ధవాహకాలు 21) మాదీకరణము 22) గ్రహీత మాలిన్యాలు 23) p - రకం 24) హోలులు
25) ఎలక్ట్రానులు 26) గాలియం, ఇండియం, అల్యూమినియం, బోరాన్ మొ॥. 27) దాత 28) n - రకం
29) ఎలక్ట్రానులు 30) హోలులు 31) తటస్థం 32) హోలులు 33) రాగి (విద్యుత్ వాహకం) 34) అల్యూమినియం
35) హోలులు 36) జంక్షన్ 37) లేమి పొర, లేమిప్రాంతం 38) అవరోధ పొటెన్షియల్ 39) జంక్షన్ డయోడు
40) 41) వాలు 42) ఎదురు 43) అల్పనిరోధాన్ని 44) అత్యధిక 45) వాలు బయాస్ 46) ఏకధిక్కారి
47) కాంతి ఉద్గార 48) ఉద్గారకం, ఆధారం, సేకరిణి 49) జంక్షను ట్రాన్సిస్టరు 50) ఉద్గారకాన్ని 51) ఏకధిక్కారి
52) ఆంప్లిఫయర్ 53) ఆంప్లిఫికేషన్ 54) 30k.Hz, 30 M.Hz. 55) 30 M.Hz , 300 M.Hz.
56) మాడ్యులేషన్ 57) డీ మాడ్యులేషన్ 58) స్కానింగ్ 59) ఐకనోస్కోపు 60) కినీస్కోపు 61) రేడియో పౌనఃపున్యం
62) గ్రాహకం 63) శృతి వలయం 64) స్థానిక డోలని 65) డోలన పరిమితి మాడ్యులేషన్ 66) పౌనఃపున్య మాడ్యులేషన్ 67) I.C. 68) మైక్రోప్రాసెసర్ 69) కీ బోర్డు, మౌస్ 70) కంట్రోల్ యూనిట్ (నియంత్రణ విభాగం)
71) అరిథ్ మెటిక్ లాజిక్ యూనిట్ 72) ప్రింటర్, మానిటర్ 73) సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్
( కేంద్ర విధాన విభాగము) 74) Memory, c.u,A.L.U 75) బిట్ 76) బైట్ 77) పదం 78) 8 79) జోన్ బిట్లు
80) న్యూమరిక్ బిట్లు 81) ప్రోగ్రామ్ 82) యంత్రభాష 83) హర్డ్‌వేర్ 84) యంత్రభాష 85) ఉన్నతస్థాయి భాష
86) ఉన్నతస్థాయి భాష 87) కంపైలర్ 88) సాఫ్ట్‌వేర్ 89) ఉన్నతస్థాయి భాష 90) బేసిక్, కోబాల్ మొ॥
91) 1944 92) 4 93) 4 94) వ్యతిరేకం

## జతపరుచుట

1) D 2) A 3) B 4) E 5) C
6) C 7) E 8) B 9) A 10) D
11) E 12) A 13) D 14) B 15) C
16) E 17) A 18) D 19) C 20) B